
# ఆహ్వానం

శ్రీమతి ప్రభావతీ నారాయణరావు




'సార్ ! మీకు లెటరు వచ్చింది.'

అంటూ ప్యూన్ రంగయ్య ఒక కవరు టేబిల్ మీద పెట్టి వెళ్లిపోయాడు.

కవరు చూస్తూ ఒక్కక్షణం తెల్లబోయాడు మాధవ్. సాధారణంగా తనకు లెటర్సు రావు. ఒకేవేళ వచ్చినా యింటి అడ్రసుకే వస్తాయికాని ఆఫీస్‌కు అసలురావు.

'కవరు చేత్తో పట్టుకొని ఎవరు వ్రాశారో చూసుకోకుండా పిచ్చిగా ఆలోచిస్తున్నా నేమిటి' అని అనుకుంటూ కవరుచింపి చదవడం మొదలు పెట్టాడు.

డియర్ మాధవ్ ! నమస్తే !

'ఎవరీ వ్యక్తి ?' అని ఆశ్చర్యపోతున్నారా ? మీరెప్పుడూ నన్ను చూసి వుండరు. కాని మిమ్మల్ని నేను రోజూ చూస్తూ వుంటాను. ఎన్నాళ్లనుంచో మీతో మాట్లాడాలనీ మీతో స్నేహం చేయాలనీ కోరికగా వుంది. ఇంతకూ నన్ను పరిచయం చేసుకోలేదుకదూ ? నాపేరు రాధిక. అంతకన్నా ఎక్కువ వివరాలు అక్కర్లేదనుకోండి. మీరీ విషయంలో అన్యథా భావించరని తలుస్తాను. ఏమిటీ మనిషి అనుకుంటున్నారు ? మీ స్నేహం కావాలని నిష్కల్మష హృదయంతో మిమ్మల్ని కోరుచున్నాను. అటువంటి సంస్కారం, నాగరికత మీలో వున్నాయని నా నమ్మకం. ఈ విషయంలో మీ కెటువంటి అభ్యంతరం వుండదనుకుంటా. త్వరలోనే మీ ఎదుట పడేందుకు ప్రయత్నిస్తాను, ఇక వుంటాను.

ఇట్లు
మీ స్నేహం కోరుచూ
రాధిక.

వుత్తరం పూర్తిగా చదివిన మాధవ్ ఒక్కక్షణం నిశ్చేష్టుడయాడు. తలంతా ఆలోచనలతో వేడెక్కింది. 'ఏమిటీవిపరీతం?. ఎవరీ రాధిక'? అయినా ఆమె తనస్నేహం కోరడం ఏమిటి ?

ఎప్పుడూ ఆటువంటి సంఘటన ఎదుర్కోని మాధవ్ అయోమయస్థితిలో పడ్డాడు.

మాధవ్‌కు అసలు ఆడవాళ్ళతో మాట్లాడ్డం అన్నా, వాళ్ళతో స్నేహం చేయడమన్నా అదొ కరకమైన భయం, యం. ఎ. చదివినా కాలేజీలో 'ఏదో అవసరంవస్తే తప్ప ఏ అమ్మాయితోనూ ఐదునిముషాలకన్న ఎక్కువసేపు మాట్లాడి

విరగడైనా అటువంటిది — ఆనాడు తీరాధిక

తం స్నేహం కోరడం ఏమిటి? అందు లోనూ తనకు పెళ్లయి పదిరోజులన్నా కాలేదు. భార్య విశాలతో సరిగ్గా మాట్లాడ కన్నా లేదు. 'యిప్పుడీ సమస్య ఏమిటి?' ఆలోచనలలో ఏపని చేయబుద్ధి కాలేదు.

నాలుగవగానే స్కూటర్ స్టార్ట్‌చేసి యింటికి బయల్దేరాడు మాధవ్.

యింటికి రాగానే వదినగారు పెట్టిన టిఫిన్‌తిని కాఫీ తాగాడు. మళ్లీ రాధిక ఉత్తరం గుర్తుకువచ్చి ఆలోచనలు ముసురుకున్నాయి.

ఆలోచిస్తూ కూర్చుంటే యింటో వాళ్లందరూ తనను ఆటలు పట్టిస్తారేమోననిపించింది మాధవ్‌కు. వెంటనే స్నానం చేసి బట్టలు వేసుకొని, 'అమ్మా! మూర్తి వాళ్ళింటికి వెళ్తొస్తాను' అంటూ బయట పడ్డాడు.

చిన్నప్పటి నుంచి మూర్తికి, మాధవ్‌కి మంచి స్నేహం. మూర్తికి పెళ్ళయి రెండు సంవత్సరాలయింది. మూర్తి భార్య సరోజ కూడా చాలా చనువుగా వుంటుంది. 'రావోయ్! తమ్ముడూ!' అంటూ ఆప్యాయంగా ఆహ్వానిస్తుంది తనను. రాధిక ఉత్తరం విషయంలో మూర్తి అభిప్రాయం ఏమిటో అడగాలి అనుకొన్నాడు మాధవ్.

ఆ సమయంలో వచ్చిన మాధవ్‌ని చూసి ఆశ్చర్యపోయాడు మూర్తి.

'పెళ్ళయి పది రోజులన్నా కాలేదు. అటువంటి అందమైన సాయంకాలాలు ఆనందంగా గడపవలసింది పోయి, ఇలా రోడ్లట్కు తిరుగుతున్నావేమిటి?' అన్నాడు మూర్తి.

అప్పుడే లోపల్నించి వచ్చిన సరోజ మాధవ్‌ని చూసి 'అదేం ఒక్కడివే వచ్చావు? మా మరదల్ని తీసుకు రాలేదేం?' అంది.

'ఆషాఢ మాసంట కదా! మొన్న వాళ్ళ మామయ్య గారు వచ్చి వాళ్ళింటికి తీసుకు వెళ్ళారు.' అన్నాడు మాధవ్.

'ఓహో! అదా సంగతి?' నవ్వుకుంటూ లోపలికి వెళ్ళింది సరోజ.

'అయితే అబ్బాయిగార్కి విరహ బాధ అన్నమాట.' అన్నాడు నవ్వుతూ మూర్తి.

'నోరు ముయ్యరా! అసలు సంగతి చెప్ప నీయకుండా ఏమిటా వాగుడు?' అన్నాడు కొంచెం కోపంగా మాధవ్.

'సరే! చెప్పు ఏమిటి కథ?'

# ఆషాఢం

'ఇదిగో యిది చదువు' అంటూ రాధిక వ్రాసిన కవరు అందించాడు మాధవ్.

ఉత్తరం పూర్తిగా చదివిన మూర్తి గట్టిగా నవ్వాడు.

అతని నవ్వు చూసి ఆశ్చర్య పోయాడు మాధవ్.

'నువ్వు చాలా అదృష్టవంతుడివిరా!' అన్నాడు సీరియస్‌గా.

'అంటే?' అన్నాడు అర్థం గాక.

'ఏం లేదోయ్! రాధికే స్వయంగా మాధవుడి స్నేహాన్ని కోరి వచ్చింది.

'ఛ! ఏమిటా మాటలు! పెళ్ళయిన వాణ్ణని తెలిసుండి కూడా.'

ఇంతలో సరోజ కాఫీ కప్పులతో వచ్చింది.

కాఫీ త్రాగి 'ఇంక వెళ్తాను' అంటూ బయటకు నడిచాడు మాధవ్.

'ఉండు! నేనూ వస్తాను' అంటూ తను కూడా బయలుదేరాడు మూర్తి.

ఉత్తరం విషయంలో తన సలహా కోరు తున్నాడని చెప్పకుండానే గ్రహించాడు మూర్తి.

మూర్తిని ఎక్కించుకొని స్కూటరు పోనిచ్చాడు మాధవ్. కొంతదూరం వెళ్ళాక యిక్కడ ఆపు అన్నాడు మూర్తి. అడగవలసిన విషయం ఎలా అడగాలో అర్థంకాలేదు మాధవ్‌కు.

మాధవ్ ఉద్దేశం గ్రహించి నట్టుగా—

## గులాబీలతో గుల్‌కంద్

కావలసినవి:—

పంచదార—ఒక గ్లాసుడు.

గులాబీ పూలరేకలు—ఒక గ్లాసుడు.

చేసేపద్ధతి:— పంచదారలో గులాబీ పూల రేకులను కలిపి ఎల్లెంలో వేసి బాగా పిసకాలి. అలా పిసికితే రేకులనుండి తడివచ్చి పంచదార అంతా కరుగుతుంది. బాగా కరిగే వరకు పిసకాలి. కరిగింతర్వాత తడిలేని సీసాలో ఎత్తి పదిరోజుల పాటు ఎండలో ఉంచాలి సీసాను. బాగా ఊరిన తర్వాత తింటూ ఉంటే ఒంటికి మంచిది.

—మూర్తిశ్రీ జయసౌజన్య

'పెట్టే ఉత్తరానికి యింత ఆలోచనా ఏమిటి? అయినా ఆమె కోరింది స్నేహం మాత్రమే కదా! మగవాడివై యుండి ఆడపిల్లతో స్నేహం చేయడానికి భయపడితే ఎలా? ధైర్యంగా వుండాలి. ఇలాంటి చిన్న విషయంలో పిచ్చిగా ఆలోచించడం మగవాడి లక్షణం గాదు. మళ్ళీ యింకో ఉత్తరం రావచ్చు. ఎదురుచూడు. ఇక్కడ కొద్దిగా పని వుంది వెళ్తాను' అంటూ ఎదురుగుండా ఉన్న షాపువైపు దారి తీశాడు మూర్తి.

భోజనం చేసి పక్కమీద వ్రాలిన మాధవ్‌కు ఆలోచనలు ఎంతకీ నిద్ర పట్టనీయలేదు. మూర్తి అన్న మాటలు గుర్తుకి వచ్చి పౌరుషాన్ని తెప్పించాయి.

* * *

మూర్తి అన్నట్టుగానే మూడు రోజుల తరువాత మాధవ్ ఆఫీసులో వుండగా ప్యూన్ రంగయ్య ఒక కవరు టేబిల్ మీద పెట్టి వెళ్ళాడు.

ఈసారి ముందు విధంగా ఆలోచించకుండా కవరు చింపి చదవడం మొదలు పెట్టాడు.

డియర్ మాధవ్! నమస్తే!

నేనింతకుముందు వ్రాసిన — అందినదని తలుస్తాను. నాతో స్నేహం చేయడాన్కి అభ్యంతరం వుండదన్న ధైర్యంతో నేనీ వుత్తరాన్ని వ్రాస్తున్నాను. ఎదుట పడకుండా ఏమిటీ వుత్తరాలు. అనుకుంటున్నారా? అందుకే ప్రయత్నిస్తున్నాను. నేను మీ ఆఫీస్‌కు రావడం బాగుండదు, అందుకని ఎక్కడికైనా ప్రోగ్రాం వేసుకుంటే బాగుంటుంది కదూ? అన్నీ నేనే నిర్ణయిస్తున్నానని కోపంగా వుందా? ముందు నేను మీ ఎదుట పడాలికదా మరి. నాకు 'జమ్రుధ్ మహల్'లో పిక్చరు చూట్టం అంటే చాలా యిష్టం. తరువాత మీ యిష్టాన్ని చెపుదురుగాని ఎల్లుండి ఆదివారం కదా! నన్ను జమ్రుద్ దగ్గరే కలుసుకోండి. ఎలా గుర్తుపట్టాలి అనుకుంటున్నారా! నా డ్రెస్ చూసి గుర్తుపట్టండి. ఎర్రరంచు తెల్లచీర, అదే ఎరుపురంగు జాకెట్, తల్లో ఎర్రగులాబీ ... ఈ సారి సునాయాసంగా గుర్తు పట్టగలరనుకుంటా. ఆదివారం సాయంత్రం నాలుగున్నర గంటలకు సరేనా? నాకుమాత్రం ఆశాభంగం కలిగించకండేం. తప్పకుండా ఆరోజు మీకోసం

విడుదు చేస్కుంటాను మర్చిపోకండి."

ఇట్లు
రాధిక.

మళ్ళీ ఆలోచనలు మొదలయాయి మాధవ్‌కు. యిప్పుడేం చేయాలి? కాదనడానికి కూడా వీలుకాకుండావుంది. పెళ్ళయి తను యింకో స్త్రీతో స్నేహం చేస్తే తన భార్య విశాల సహించగలదా? విశాల గుర్తుకు రాగానే మంచి ఆలోచన వచ్చింది. తను ఈ రోజు వాళ్ళింటికి వెళ్ళి విశాలతో మాట్లాడి విశాలను కూడా ఎల్లుండి తనతో తీసుకువెళ్ళి రాధికకు పరిచయం చేస్తే చాలా బాగుంటుంది. విశాలకు అసలు విషయం చెప్పేయవచ్చు. విశాల తనను అర్థం చేసుకుంటుంది.

'అమ్మయ్య! సమస్య తేలిపోయింది.' అనుకున్నాడు మాధవ్. అన్పించిందే తడవుగా స్కూటర్ స్టార్ట్‌చేసి చిక్కడపల్లి వేపు పోనిచ్చాడు.

ఇంటి ముందు స్కూటర్ దిగి లోపలకు వెళ్ళాలా? వద్దా? అనుకొంటూ నిలబడి పోయాడు.

కారణం లేకుండా యిలా వస్తే వాళ్ళు ఏమనుకుంటారు? 'అప్పుడే భార్య కోసం పరిగెత్తుకొంటూ వచ్చాడు' అని నవ్వుకుంటారేమో. ఛీ! వెనక్కి వెళ్ళిపోతే...అనుకుంటుండగానే వరండాలో కుర్చీలో కూర్చున్న విశాల మావయ్యగారు రామనాథం గారు 'లోపలికి రావోయ్! అక్కడే నిలబడిపోయావేం?' అంటూ ఆహ్వానించారు.

తప్పించుకోవడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది మాధవ్‌కు.

'ఏమైతే అయింది,' ధైర్యంగా లోపలికి వెళ్ళాడు మాధవ్.

'కూర్చో!' అంటూ కుర్చీ చూపించారు రంగనాథంగారు.

'ఏమిటి విశేషాలు.' అంటూ క్షేమ సమాచారాలు అడిగారాయన. వెంటనే వచ్చిన ఆలోచనతో 'యిక్కడ దగ్గరలో వున్న స్నేహితుడింటికి వచ్చాను దారిలో మీ యిల్లు కన్పించింది. చూసి పోదామని వచ్చాను.' అంటూ సమయస్ఫూర్తిగా చిన్న అబద్ధం ఆడాడు మాధవ్.

'ఏమేవ్! మాధవ్ వచ్చాడు.' అంటూ కేకవేశారు ఆయన భార్య నుద్దేశించి.

ఆయన సతీమణి బయటకు వచ్చి క్షేమ సమాచారాలు అడిగి లోపలకి వెళ్ళిపోయింది.

రామనాథంగారు ఒక లాయరు. ఆయన కబుర్లు చెప్పడం మొదలుపెట్టాడంటే ఒక పట్టాన వదిలిపెట్టడు. ఏవో రాజకీయాల గురించి మాట్లాడ్డం మొదలు పెట్టాడు ఆయన. విశాలతో మాట్లాడే అవకాశం కోసం ఎదురుచూస్తున్న మాధవ్‌కు ఆయన మాటలు ఏవీ చెవికెక్కడం లేదు. యింతలో కాఫీ తీసుకు వచ్చింది సుశీలమ్మగారు. విశాల తీసుకు రాకూడదూ అనుకున్నాడు మనసులో. అయిష్టంగానే కాఫీ త్రాగాడు. విశాలతో మాట్లాడే అవకాశం దొరుకుతుందేమోనని

'ఆశ ఒక ప్రక్క' రామనాథంగారి మాటలు విసుగెత్తిస్తున్నాయి వేరొకప్రక్క. ఏం చేయాలో తోచలేదు మాధవ్‌కు.

'ఏయ్ ఆగు!' కేక వినిపించిన వైపు చూచాడు తను. అటుగా పరిగెత్తుకు వచ్చిన నాలుగేళ్ళ రామనాథంగారి చిన్నమ్మాయికి గౌను వేయడాన్కి వచ్చింది విశాల.

విశాలను చూడగానే మాధవ్ ముఖం సంతోషంతో విప్పారింది. కానీ అది ఎంతోసేపు వుండలేదు.

అప్పుడే ఒకసారి మాధవ్ కేసి చూసింది విశాల. వెంటనే ముఖం తిప్పేసుకొని ఆ పిల్ల చేయి పట్టుకొని లోపలకు వెళ్ళిపోయింది.

మాధవ్ హృదయం కలుక్కుమంది. 'అబ్బ! ఆ చూపులో ఎంత నిర్లక్ష్యం? 'అసలు కట్టుకున్న భర్త అన్నభావం ఏకోశానా వున్నట్లులేదు.'

ఆ సంఘటన జరగగానే ఒక్క క్షణం అక్కడ వుండబుద్ధి కాలేదతనికి. వెంటనే లేచి నిలబడుతూ 'యింక నేను వెళ్తానండి' అన్నాడు.


'అదేమిటోయ్! రాత్రికి భోజనం చేసి వెళ్దువుగాని' అన్నారు రామనాథంగారు.

అప్పుడే లోపల్నించి వచ్చిన ఆయన సతీమణి కూడా అదేమాట అంది.

విశాల అలా చూసి వుండకపోతే తను తప్పక ఒప్పుకొనేవాడు. కాని అలా జరగలేదు, సరిగదా తనసలు రావడం యిష్టంలేనట్లుంది.

'లేదండి అన్నయ్యా, అమ్మా, వదినా

హరిరామ్



అంతా నాకోసం భోంచేయకుండా ఎదురు చూస్తుంటారు.' అంటూ బయటకు వచ్చేసి స్కూటర్ స్టార్ట్ చేసాడు. ఆ రాత్రి ఎంతకీ నిద్ర పట్టలేదు మాధవ్‌కు. పెళ్ళయిన పదిరోజుల్లోనే ఏమిటీ విపరీతాలు? విశాలకు తనంటే అంత నిర్లక్ష్యం ఎందుకు? ఎవరో ముక్కూ మొహం తెలియని రాధిక తన స్నేహం కోరి రావడం ఏమిటి? అన్నీ జవాబు లేని ప్రశ్నలు ... ఆదివారం నాటి ప్రోగ్రాం అంతా విశాలతో చెప్పి విశాలను కూడా తీసుకు వెళ్దామనుకున్నాడు కాని యిప్పుడేమయింది!

అసలు యిదంతా విశాల వాళ్ళ మామయ్యగారింటికి వెళ్ళడం వల్లే జరిగింది. లేకుంటే తను యిక్కడే వుండేది.

అసలు ఆషాఢమాసం లేకుంటే బాగుండేది. విశాలను పంపించడం తనకసలు యిష్టంలేదు.

అత్తా కోడళ్ళు ఒక యింట్లో వుండకూడదు అంటూ తనను, విశాలను వేరు చేశారి పెద్దలు. ఒక్కసారిగా కోపం వచ్చింది పెద్దవాళ్ళందరి మీద. కాలం మారుతున్నా వీళ్ళు మారరు. అన్నీ మూఢ నమ్మకాలు. ఆషాఢంట ఆషాఢం అనుకున్నాడు కసిగా.

అంతలో రాధిక గుర్తుకు వచ్చింది. రాధిక తన స్నేహం కోరి వచ్చింది. తనెందుకు వూరుకోవాలి. ఈ దెబ్బతో విశాలకు కూడా బుద్ధి చెప్పాలి. ఎల్లుండి తప్పక రాధికను కలుసుకోవాలి, అనుకుంటూ నిద్రలోకి జారాడు మాధవ్.

ఆరోజు ఆదివారం. లేవగానే సాయంత్రం ప్రోగ్రాం గుర్తుకు వచ్చింది. మూర్తి దగ్గరకు వెళ్ళి సంగతి చెప్పాడు. మాధవ్ ధైర్యాన్ని మెచ్చుకున్నాడు మూర్తి.


సాయంత్రం నాలుగు గంటలకు స్నానం చేసి తనకు అన్నిటికన్న యిష్టమయిన తెల్లని టెరికాట్ షర్టు, తెల్లటి టెరికాట్ పాంట్ వేసుకున్నాడు. అందమైన నల్లని వుంగరాల జుట్టుని అందంగా మరొకసారి దువ్వుకొని బయలుదేరాడు మాధవ్. ఎర్రటి బ్లౌజ్ వేసుకుంటుందిట, ఎర్రంచు తెల్లచీర కట్టుకుంటుందిట. ఎరుపు తెలుపు తనకిష్టమయిన రంగులని ఆ విషయం చెప్పాలి అనుకున్నాడు.

ఒకవేళ ఎవరైనా తనను మోసం చేస్తున్నారేమో ఆలోచించడానికి అవకాశం లేకుండా జమ్మద్ వచ్చేసింది. స్కూటర్ ప్రక్కన ఆపి కొంచెం ముందుకు వెళ్ళాడు. వళ్ళంతా చెమటలు పట్టాయి. తను విశాలకు అన్యాయం చేస్తున్నాడా? ఏమో! తనకు తనే ధైర్యం చెప్పుకుని కొంచెం ముందుకు వెళ్ళాడు. అదో! అక్కడ ఎర్రంచు తెల్లచీర, ఎర్ర జాకెట్ తల్లో ఎర్ర గులాబి. అనుమానం లేదు. రాధికే. రెండడుగులు దూరంలో వుండగా రాధిక యిటు తిరిగింది.

మాధవ్ నోటమాట రాక నిశ్చేష్టుడయ్యాడు.

'ఏమిటి? అలా నిలబడి పోయారు?' అంది చిరునవ్వు నవ్వుతూ రాధికగా వచ్చిన విశాల.

'విశాలా? నువ్వా!' అన్నాడు యింకా



ఆశ్చర్యంగా.

'అవును విశాలనే' అంది చిన్నగా నవ్వుతూ.

'మరి మరి ...' అప్పైన ఏమనాలో తెలియలేదు మాధవ్‌కు.

# ఆషాఢం

'అదంతా తరువాత మాట్లాడుకొందాం. అంతా మనకేసే చూస్తున్నారు. అలా తాజ్‌కి వెళ్దాం పదండి' అంది సిగ్గుగా.

ఆ మాట విని చుట్టుప్రక్కల్ని గమనించాడు మాధవ్. అందరూ తమ వంకే చూస్తున్నారు. కొంచెం దూరంలో యిద్దరమ్మాయిలు మాత్రం విశాల కేసి చూసి నవ్వారు.


# ప్రజాదరణగల గొప్ప పోటీ

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

ఎంట్రీ ఫీజు లేదు.

మీరుకూడా తప్పకుండా ఒకబహుమతి పొందగలరు. **మొదటి బహుమతి:** ఒక టెలివిజన్ సెట్ లేక ఒక టేప్ రికార్డర్. **రెండవ బహుమతి:** (20) టోయో 'మేజర్' హై—ఫై—ఆల్ వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్‌సిస్టర్స్—ఖరీదు రు. 450. **మూడవ బహుమతి:** (15) టోయో 'డీలక్స్' పోర్టబుల్ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్‌సిస్టర్ — ఖరీదు రు. 275. **నాలుగవ బహుమతి:** (10) టోయో 'జూనియర్' ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్‌సిస్టర్—ఖరీదు రు. 270.

పైన చూపబడిన ఖాళీగళ్లలో 15(పదునైదు) నుండి 30(ముప్పది)వరకుగల అంకెలను అడ్డముగా, నిలువుగా లేక అయి మూలలా యెట్లు కూడినా మొత్తము 90 (తొంబది) వచ్చేట్లు వేయువలెను. ఒక్కొక్క అంకెను ఒకసారు మాత్రం ఉపయోగించవలెను.

ఎంట్రీ ఫీజు: **ఎంట్రీ ఫీజు లేదు.** ఇది ప్రజాదరణ కొరకు నడువబడుచున్న పోటీ. **ఎంట్రీలు పోస్టుచేయుటకు ఆఖరుతేదీ 15—7—72. ఫలితములకుతేదీ: 20—7—72**

సహాయము కొరకు 86 మొత్తము గల నమూనా

| | | | |
|---|---|---|---|
| 23 | 17 | 18 | 28 |
| 26 | 20 | 15 | 25 |
| 21 | 27 | 24 | 14 |
| 16 | 22 | 29 | 19 |

**నిబంధనలు:** (1) ఎంట్రీలు పంపుటకు సాదా కాగితము ఉపయోగించండి. (2) సవరణలు, దిద్దులు వగైరాలు గల ఎంట్రీలు నిరాకరింపబడును. (3) ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈపోటీవిషయములో ఇదియొక ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీలయొక్క సక్రమం మాయొక్క అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితముగా చూడబడును. (5) మొదటి బహుమతి (1) మా అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో సక్రమముగా నున్నట్లు కనుగొనబడినదానికి యివ్వబడును. (6) రెండవ బహుమతి (20) పైన అడ్డముగా నున్న మూడు వరుసలతో సమానముగా నున్నవానికి యివ్వబడును. (7) మూడవ బహుమతి (15) మా అఫిషియల్ సొల్యూషన్ యే వరసలో గాని యే అంకెగాని సమానముగా నున్న వానికి యివ్వబడును. (8) నాలుగవ బహుమతిని ప్రమోటరు సంతృప్తిగా నున్నట్లు తలచిన (10) యెంట్రీలకు యివ్వబడును. (9) గెలుపొందినవారు, సదరు బహుమతులను పొందుటకు పోస్టేజి, ప్యాకింగు, లైసెన్సు ఫీజు వగైరాలను చెల్లించవలెను. (10) మూడవ మరియు నాలుగవ బహుమతులు పొందినవారు పైన తెలుపబడిన ఖర్చులతో కూడా ట్రాన్‌సిస్టర్ ఖరీదులో సగముచెల్లించవలెను. (11) ఫలితములకు 25 పైసల స్టాంపులు పంపవలెను. (12) తగినంత స్టాంపులు పంపనిదే యే యెంట్రీకి బదులు పంపబడదు. (13) మీ అడ్రసు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి. (14) ఒక కుటుంబం ఒక యెంట్రీ మాత్రమే పంపవలెను. (15) ఒకటి కంటే యెక్కువ యెంట్రీలను వేరు వేరు అడ్రసులలో ఒకే దస్తూరితోగాని లేక వేరు వేరు దస్తూరిలతో గాని పంపబడు యెంట్రీలు నిరాకరింపబడును. (16) బహుమతి నగదు రూపములో యివ్వబడదు. (17) కటింగ్‌ను ఉంచుకోండి, లేక భవిష్యత్తులో ఉపయోగములకు యీ నిబంధనల కాపీ ఉపయోగించుకోండి.

Director — Contest — Department :

**TELE - CENTRE**

P. O BOX No. 1484, DELHI-6.


విశాల కూడా బదులుగా నవ్వింది.

'పద వెళ్దాం' అంటూ స్కూటర్ వైపు నడిచాడు. విశాలను వెనుక కూర్చో పెట్టుకొని తాజ్ వైపు పోనిచ్చాడు. తాజ్‌లో కూర్చున్న తరువాత అడిగాడు మాధవ్.

'ఎందుకలా చేసావు?'

అయితే శ్రద్ధగా వినండి అంటూ మొదలు పెట్టింది విశాల.

'నాకు ఎవరినైనా ప్రేమించి పెళ్లి చేసుకోవాలని వుండేది కాని ముందుగానే ఎవరినైనా ప్రేమిస్తే ఎదరు దెబ్బలు తింటానేమోనని భయం చేత ఎవరినీ ప్రేమించలేదు. చివరకు మిమ్మల్ని కూడా ప్రేమించకుండానే పెళ్లి చేసుకున్నాను. కాని నాకోరిక తెలిసిన నా స్నేహితులు కమల, శ్యామల కలిసి ఈ ప్లాను వేశారు. దానికి తోడు **ఆషాఢం** కలిసి వచ్చింది వాళ్ల ప్లాను విజయం పొందింది.' అంది విశాల.

'మరి మీ యింటికి వస్తే నువ్వు...' అన్న మాటల్ని మధ్యలోనే ఆపి, 'క్షమించండి. మా ప్లాను భగ్నం అవుతుందేమోనని అలా ప్రవర్తించాల్సి వచ్చింది.' అంది.

'యింకా ఏమైనా సందేహాలున్నాయా?' అంది నవ్వుతూ.

'ఒకవేళ వేరే రాధిక కోసం నేను వెళితే...'

మగవాడికి 'అటువంటి ధైర్యం వుండాలి. అదే నాకిష్టం. మీ మీద నాకు నమ్మకం వుంది. పదండి పిక్చరు టైమ్ అయింది' అంది లేస్తూ.

ఆషాఢ మాసం అంతా మంచి ప్రేమికులుగా గడిపారు.

'ఆషాఢం మనకో మంచి అవకాశాన్నిచ్చింది కదూ?' అంది విశాల.

'అవును.' అన్నాడు అంతకుముందు ఆషాఢాన్ని తిట్టుకున్న మాధవ్.